ఈనాడు
తూర్పుగోదావరి

శుక్రవారం 20 జులై 2018 16 పేజీలు

# ఈసీఈతో సాంకేతిక పురోగతి

## జేఎన్‌టీయూకే రెక్టార్ పూర్ణానందం

**భానుగుడి సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే:** ఈసీఈ మిగతా విభాగాలకంటే అత్యుత్తమమైందని, ఆధునిక కాలంలో సాంకేతిక పురోగతి ఈ విభాగంతోనే జరుగుతుందన్నారు. జేఎన్టీయూకేలో వీఎల్ఎస్ఐ డిజైన్, సిగ్నల్ ప్రాసెసింగ్, ఇమేజ్ ప్రాసెసింగ్, కమ్యూనికేషన్స్ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్ (విస్పైస్-18) అనే అంశంపై జరిగే రెండురోజుల జాతీయ సదస్సును రెక్టార్ కె.పూర్ణానందం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం సాంకేతికత అందుబాటులో ఉండేది కాదని, ప్రస్తుతం వీఎల్ఎస్ఐ, ఎంబెడెడ్ సిస్టమ్స్ ద్వారా శాటిలైట్ పనితీరు, రక్షణశాఖ నిర్వహణ సునాయాసంగా చేయగలుగుతున్నామన్నారు. చిన్న చిప్స్, సర్క్యూట్స్, టచ్ స్క్రీన్‌తో పెద్దయంత్రాల పనితీరును వేగవంతం చేయగలిగామన్నారు. అనంతరం సదస్సుకు సంబంధించిన విధివిధానాల సంచికను విడుదల చేశారు. కార్యక్రమంలో జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ జీవీఆర్ ప్రసాదరాజు, వైస్ ప్రిన్సిపల్స్ ఏఎం ప్రసాద్, బి.బాలకృష్ణ, ఉమేష్‌చంద్ర పాటిల్, టీకే పాత్ర, కె.పద్మప్రియ, బి.లీలాకుమారి, కె.ఝాన్సీరాణి, అరుణ త్రిపాఠిలు కార్యశాల కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

### మార్పును ఆహ్వానిస్తే గెలుపే..

జేఎన్టీయూకే అలూమ్ని ఆడిటోరియంలో సాయంత్రం పెట్రోలియం ఇంజినీరింగ్ అండ్ పెట్రోకెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పెట్రోలియం ఇండస్ట్రీ(ఎఫ్ఐపీఐ) స్టూడెంట్ చాప్టర్ రెండో వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్‌పీహెచ్‌టీ ఎసెట్ గ్రూపు జీఎం ఎస్.సత్యపాల్ హాజరై మాట్లాడారు. కేవలం జ్ఞానం సంపాదించడమే విజయం కాదని, ప్రతిరోజు కొత్తపాఠం ద్వారా విషయాలను నేర్చుకుంటూ ఆ జ్ఞానాన్ని మరింత పెంచుకుంటూ ముందుకు సాగాలన్నారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని నైపుణ్యాలు పెంచుకొని ఆ లక్ష్య సాధనకు అవసరమైన వ్యూహాలు రచించాలన్నారు. మార్పును ఆహ్వానించదగ్గ వారే జీవితంలో గెలుపు సాధిస్తారన్నారు. ఓఎన్‌జీసీ డీజీఎం నరహరి మాట్లాడుతూ పెట్రోలియం విభాగంలో అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు దీనికి తగ్గట్టుగా నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబరచిన మూడో సంవత్సరం బీటెక్ విద్యార్థులకు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కేవీరావు, సీవీజీ కృష్ణ, ఎస్‌కేఎస్ చార్యులు, విద్యార్థులు హాజరయ్యారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రెక్టార్ పూర్ణానందం

## త్రీ డైమన్షన్‌తో అద్భుతమైన డిజైన్ల రూపకల్పన

**భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే:** జేఎన్టీయూకేలో ఇ-ట్యాబ్స్ సాఫ్ట్‌వేర్‌పై వారంపాటు నిర్వహించే కార్యశాల గురువారం సివిల్ సెమినార్ హాలులో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెక్టార్ కె.పూర్ణానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రీ డైమన్షన్స్ సాఫ్ట్‌వేర్ చాలాప్రసిద్ధి చెందిందని, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌కు ఇది ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సివిల్ ఇంజినీరింగ్‌కు సంబంధించిన పరిశ్రమల్లో స్ట్రక్చరల్ డిజైన్ అండ్ ఎనాలిసిస్‌కు ఈ సాఫ్ట్‌వేర్‌ను జోడిస్తే అద్భుతమైన డిజైన్లను రూపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జీవీఆర్ ప్రసాదరాజు, వైస్ ప్రిన్సిపల్ బి.బాలకృష్ణ, సివిల్ విభాగాధిపతి ఎం.స్వరూపారాణి, కార్యశాల కన్వీనర్ ఎస్.షమీనాభాను, రిసోర్సుపర్సన్‌గా మహేష్ వ్యవహరిస్తున్నారు.